# టెట్ - తెలుగు పేపర్ 1

## 2వ ప్రకరణం – కవులూ, కావ్యాలూ, రచనలు, ప్రక్రియలు

కంటెంట్ సిలబస్‌లో అతి విస్తృతమైంది. అతి ముఖ్యమైంది. ఈ ప్రకరణంలో 5 లేదా 6 ప్రశ్నలు రావచ్చు.

1. నన్నయకు ముందున్న యుగాన్ని ఏమంటారు?

జ. **(ప్రాజ్ఞన్నయ యుగం)**

2. కవుల ప్రాధాన్యాన్ని అనుసరించి యుగ విభజన చేసిన సాహిత్య చరిత్రకారుడు?

జ. **(ఆచార్య పింగళి లక్ష్మీకాంతం)**

3. కవుల పోషించిన రాజవంశాల ఆధారంగా యుగ విభజన చేసిన సాహిత్య చరిత్రకారుడు?

జ. **(ఆరుద్ర – సమగ్రాంధ్ర సాహిత్యం)**

4. తెలుగులో తొలి గద్య శాసనం?

జ. **(క్రీ.శ. 575 నాటి ఎర్రగుడిపాడు శాసనం)**

5. తెలుగులో తొలి పద్య శాసనం?

జ. **(అద్దంకి పండరంగ శాసనం – క్రీ.శ. 848)**

6. నన్నయ ఎవరి ఆస్థాన కవి?

జ. **(రాజరాజ నరేంద్రుని)**

7. నన్నయ మహాభారతంలో ఎన్ని పర్వాలు అనువదించాడు?

జ. **(రెండున్నర పర్వాలు. ఆదిసభ పర్వాలు, అరణ్య పర్వ సగభాగం)**

8. నన్నయ రాసిన వ్యాకరణ గ్రంథం

జ. **(ఆంధ్రశబ్ద చింతామణి)**

9. నన్నయ కవితా గుణాలు

జ. **(1. ప్రసన్న కథాకలితార్థయుక్తి, 2 అక్షరరమ్యత, 3. నానారుచిరార్థ సూక్తినిధిత్వం)**

10. నన్నయ బిరుదులు?

జ. **(ఆదికవి, శబ్దశాసనుడు లేదా వాగనుశాసనుడు)**

11. నన్నయకు భారతాంధ్రీకరణలో సహకరించిన లేఖకుడు?

జ. **(నారాయణ భట్టు)**

12. మహాభారతానికున్న మరో పేరు?

జ. **(జయ)**

13. సంస్కృత మహాభారత రచయిత?

జ. **(వేదవ్యాసుడు)**

SAKSHI

14. పంచమ వేదమని దేన్ని పిలుస్తారు?
జ. **(మహాభారతం)**
15. శివకవి యుగంగా ఏ కాలాన్ని పరిగణిస్తారు?
జ. **(క్రీ.శ. 12వ శతాబ్ది)**
16. శివ కవిత్రయంగా ప్రసిద్ధులెవరు?
జ. **(1. నన్నెచోడుడు, 2. మల్లిఖార్జున పండితారాధ్యుడు, 3. పాల్కురికి సోమన)**
17. 'కుమార సంభవం' కావ్యకర్త?
జ. **(నన్నెచోడుడు)**
18. తెలుగులో తొలిశతకం – శతకకర్త?
జ. **(వృషాధిప శతకం – పాల్కురికి సోమన)**
19. వృషాధిప శతకం ఏ ఛందస్సులో ఉంది?
జ. **(చంపక–ఉత్పల మాలలు)**
20. బసవోదాహరణకర్త
జ. **(పాల్కురికి సోమన)**
21. పాల్కురికి సోమన రాసిన పురాణ గ్రంథం?
జ. **(బసవ పురాణం)**
22. మార్గదేశ కవితలను తొలిసారిగా ప్రస్తావించిన కవి?
జ. **(నన్నెచోడుడు)**
23. కవిరాజశిఖామణి బిరుదున్న కవి?
జ. **(నన్నెచోడుడు)**
24. శివతత్త్వసార గ్రంథకర్త
జ. **(మల్లిఖార్జున పండితారాధ్యుడు)**
25. తిక్కన ఎవరి ఆస్థాన కవి?
జ. **(మనుమసిద్ధి)**
26. మనుమసిద్ధికి తిక్కన అంకితమిచ్చిన గ్రంథం?
జ. **(నిర్వచనోత్తర రామాయణం)**
27. నిర్వచనోత్తర రామాయణం ఏ కోవకు చెందిన కావ్యం?
జ. **(పద్య కావ్యం)**
28. తిక్కన భారతంలో ఎన్ని పర్వాలు అనువదించాడు?
జ. **(విరాట పర్వం నుండి స్వర్గారోహణ పర్వం వరకు 15 పర్వాలు)**
29. తిక్కన ప్రతిపాదించిన కొత్త మతం?

SAKSHI

జ. (హరిహరద్వైతం)

30. తిక్కన భారతాన్ని ఎవరికి అంకితమిచ్చాడు?

జ. (హరిహరనాథుడు)

31. తిక్కన బిరుదులు?

జ. (కవిబ్రహ్మ, ఉభయకవి మిత్రుడు)

32. తిక్కన కవితా రీతుల్లో ప్రధానమైనవి?

జ. (నాటకీయత, వ్యంగ్యం, తెలుగుదనం)

33. ఎ) తిక్కన అంకితం తీసుకొన్న గ్రంథం?

జ. (కేతన దశకుమార చరిత్ర)

34. తిక్కన జన్మస్థానం

జ. (గుంటూరు)

35. భారతాంధ్రీకరణలో తిక్కనకు లేఖకుడు

జ. (గురునాథుడు)

36. మార్కండేయ పురాణకర్త?

జ. (మారన)

37. సుమతీ శతకకర్త?

జ. (బద్దెన)

38. సుమతీ శతక మకుటం?

జ. (సుమతీ – పద మకుటం)

39. సుమతీ శతక పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?

జ. (కంద పద్యాల్లో)

40. ఎర్రన ఎవరి ఆస్థాన కవి?

జ. (ప్రోలయ వేమారెడ్డి)

41. ఎర్రన బిరుదులు?

జ. (ప్రబంధ పరమేశ్వరుడు, శంభుదాసుడు)

42. తెలుగులో తొలి క్షేత్రమాహాత్మ్య కావ్యం?

జ. (ఎర్రన – నృసింహపురాణం)

43. అరణ్య పర్వ శేష రచించిన కవి?

జ. (ఎర్రన)

44. సూక్తివైచిత్రి ఎవరి కవితాగుణం?

జ. (ఎర్రన)

45. కవిత్రయం ఎవరు?
జ. (నన్నయ, తిక్కన, ఎర్రన)
46. ఉత్తర హరివంశ గ్రంథకర్త?
జ. (నాచన సోమన)
47. నాచన సోమన బిరుదులు?
జ. (సంవిధాన చక్రవర్తి, నవీన గుణసనాథుడు)
48. రంగనాథ రామాయణ కర్త?
జ. (గోన బుద్ధారెడ్డి)
49. తెలుగులో తొలి ద్విపద రామాయణం?
జ. (రంగనాథ రామాయణం)
50. చంపూ కావ్యమంటే?
జ. (పద్య గద్యాత్మకమైన కావ్యం)
51. భాస్కర రామాయణ కర్తలు?
జ. (1. హుళక్కి భాస్కరుడు, 2. మల్లిఖార్జున భట్టు, 3. కుమార రుద్రదేవుడు, 4. అయ్యలార్యుడు)
52. తెలుగులో తొలి చంపూ రామాయణం?
జ. (భాస్కర రామాయణం)
53. శ్రీనాథ యుగం (లేదా) కావ్యయుగంగా ఏ కాలాన్ని గుర్తించారు?
జ. (15వ శతాబ్ది)
54. శ్రీనాథుడు ఎవరి ఆస్థానంలో విద్యాధికారి?
జ. (పెదకోమటి వేమారెడ్డి)
55. శ్రీనాథుని గ్రంథాల్లో ప్రతిష్ఠాత్మకమైన గ్రంథం?
జ. (శృంగార నైషధం)
56. శృంగార నైషధం ఏ కావ్యానికి అనువాదం?
జ. (సంస్కృత హర్ష నైషధం)
57. శృంగారనైషధ కృతిపతి?
జ. (మామిడి సింగన)
58. శ్రీనాథుడు రాసిన వీరగాథా కావ్యం?
జ. (పలనాటి వీర చరిత్ర)
59. 'దేశ భాషలందు తెలుగు లెస్స' తొలిసారిగా ఏ గ్రంథంలో చెప్పబడింది?
జ. (క్రీడాభిరామం – శ్రీనాథుడు)
60. శ్రీనాథుడు రాసిన వీధినాటకం?

జ. (క్రీడాభిరామం)

61. శ్రీనాథుడికి కనకాభిషేకం ఎవరి ఆస్థానంలో జరిగింది?

జ. (ప్రౌఢదేవరాయలు)

62. శ్రీనాథునితో పోటీపడి ఓడిన పండితుడు?

జ. (గౌఢ డిండిమభట్టు)

63. హరవిలాస కృతిపతి?

జ. (అవచితిప్పయ్య శెట్టి)

64. శ్రీనాథుని కాశీఖండం కృతిపతి?

జ. (వీరభద్రారెడ్డి)

65. శ్రీనాథుని భీమఖండం కృతిపతి?

జ. (బెండపూడి అన్నయమంత్రి)

66. చాటుకవిగా ప్రసిద్ధుడు?

జ. (శ్రీనాథుడు)

67. పోతన గురువు?

జ. (ఇవటూరి సోమనారాధ్యుడు)

68. పోతన రాసిన దండకం?

జ. (భోగినీ దండకం)

69. పోతన రాసిన అలభ్యశతకం?

జ. (నారాయణ శతకం)

70. పోతన భాగవతాన్ని ఎవరికి అంకితమిచ్చాడు?

జ. (శ్రీరామచంద్రుడు)

71. భోగినీ దండక కృతిపతి

జ. (రావుసింగ భూపాలుడు)

72. జైమినీ భారతకర్త?

జ. (పిల్లలమర్రి పినవీరభద్రుడు)

73. 'శృంగార శాకుంతలం' కర్త?

జ. (పిల్లలమర్రి పినవీరభద్రుడు)

74. 'వాణినారాణి' అని సగర్వంగా చాటిన కవి?

జ. (పిల్లలమర్రి పినవీరభద్రుడు)

75. తెలుగులో తొలి జంటకవులు?

జ. (నందిమల్లయ – ఘంటసింగనలు)

76. నంది, ఘంట కవులు రాసిన గ్రంథం?

జ. **(ప్రబోధ చంద్రోదయం)**

77. సింహాసనద్వాత్రింశత కర్త?

జ. **(కొరవి గోపరాజు)**

78. 'భోజరాజీయం' గ్రంథకర్త?

జ. **(అనంతామాత్యుడు)**

79. 'గోవ్యాఘ్ర సంవాదం' కథ ఏ కావ్యంలోనిది?

జ. **(భోజరాజీయం)**

80. హరిశ్చంద్రోపాఖ్యాన కర్త?

జ. **(గౌరన)**

81. పదకవితా పితామహుడు?

జ. **(తాళ్లపాక అన్నమాచార్యులు)**

82. 'అదివో అల్లదివో శ్రీహరివాసము' సంకీర్తన రచయిత?

జ. **(తాళ్లపాక అన్నమయ్య)**

83. సుభద్రా కళ్యాణం ద్విపదలో రాసిన తొలి కవయిత్రి?

జ. **(తాళ్లపాక తిమ్మక్క)**

84. నీతి సీసపద్య శతక కర్త?

జ. **(తాళ్లపాక పెదతిరుమలాచార్యులు)**

SAKSHI